www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 18 ఫిబ్రవరి 2023
5
తూర్పుగోదావరి



భారత్ రంగ్ మహోత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ

ధవళేశ్వరం : స్థానిక కలెక్టర్ ఛాంబర్లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డి) ఆధ్వర్యంలో నిర్వహించే 22వ భారత్ రంగ్ మహోత్సవ్-2023 (థియేటర్ ఫెస్టివల్) పోస్టర్‌ను కలెక్టర్ మాధవీలత, కమిషనర్ కె.దినేష్‌కుమార్, నృత్య కళాశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణమోహన్‌తో కలిసి ఆవిష్కరించారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్ఎస్‌డి) ఆధ్వర్యంలో ఆనం కళాకేంద్రంలో ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు ఈ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు నాటకరంగం దాదాపు క్రీస్తు పూర్వం 2వ శతాబ్దం నుంచి మూలాలను కలిగి ఉందన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యమైన పాత్రను పోషించిందన్నారు. విజయశంకర్ ప్రముఖ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఎన్ఎస్‌డి ప్రాంతీయ కేంద్రాన్ని రాజమహేంద్రవరంలో స్థాపించడానికి ముందు ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామన్నారు.





అనపర్తి దేవీచౌక్ వద్ద బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు.. బారికేడ్లను తోసుకువస్తున్న టిడిపి శ్రేణులు

ఉద్రిక్తత

- అనపర్తిలో బాబు పర్యటనను అడ్డుకున్న పోలీసులు
- ప్రతిఘటించిన టిడిపి శ్రేణులు - కాలినడక సభాస్థలికి అధినేత

ప్రజాశక్తి - కాకినాడ, రాజమండ్రి ప్రతినిధులు సామర్లకోట, సామర్లకోట రూరల్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో టిడిపి అధినేత చంద్రబాబు చేపట్టిన పర్యటనలో మూడో రోజైన శుక్రవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాకినాడ జిల్లాలో పర్యటన అనంతరం ఆయన తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గానికి చేరుకునేందుకు బయలు దేరారు. అనపర్తి దేవీచౌక్ వద్ద ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆయన బహిరంగ సభలో మాట్లాడాల్సి ఉంది. ఆయన కాన్వాయ్ సామర్లకోట నుంచి అనపర్తి నియోజక వర్గంలోని బలభద్రపురం చేరుకునే సరికి పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనం దిగి కాలినడకన సుమారు ఏడు కిలోమీటర్ల మేర నడిచి అనపర్తి దేవీచౌక్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడా ఆయన్ని అడ్డుకునేందుకు పోలీసులు బారి కేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు బారికేడ్లను తోసుకుంటూ చంద్రబాబును సభాస్థలికి తీసుకొచ్చారు. సభ జరగకుండా మైక కట్ చేశారు. జనరేటర్లకు తాళాలు వేయించారు. చీకటి మయంగా మారడంతో కార్యకర్తలు సెల్‌ఫోన్ లైట్లను వేసి అధినేతకు సంఘీభావం తెలిపారు. దీంతో టిడిపి నాయకులే తాళాలలు బద్దలగొట్టి జనరేటర్లను ఆన్ చేయించారు.అనంతరం చంద్రబాబు మాట్లాడారు.

సైకో పాలనకు ప్రజలే స్వస్తి పలకాలి

రాష్ట్రంలో జరుగుతున్న సైకో పాలనకు ప్రజలే స్వస్తి పలకాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. సైకో పాలనలో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు. అన్ని రంగాల కార్మికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలులో స్థానిక ఎంఎల్ఎ వాటాలు వసూలు చేస్తున్నారని, గ్రావెల్ మాఫియాకు అనపర్తి నియోజకవర్గం అడ్డాగా మారిందని వివరించారు. రూ.400 కోట్ల లేటరైట్, గ్రావెల్ దోచుకునే ప్రయత్నాన్ని అడ్డుకున్న ఘన చరిత్ర నల్లమిల్లి రామకృష్ణారెడ్డిదేనని అభినందించారు. అనపర్తిలో తనను అడ్డుకోవటం సిగ్గుచేటన్నారు. గ్రావెల్ సూర్యనారాయణ ఖబడ్దార్ అంటూ అనపర్తి ఎంఎల్ఎను హెచ్చరించారు.

దళితులకు అండగా ఉంటాం...

టిడిపి ఎప్పుడూ దళితులకు అండగా ఉంటుందని చంద్రబాబు అన్నారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన సామర్లకోట నవభారత్ వెంచర్స్ పరిశ్రమ అతిథిగృహం ఆవరణలో మాజీ మంత్రి జవహర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దళిత సదస్సులో ఆయన మాట్లాడారు. దళితుల కోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశామని గుర్తు చేశారు. ఆయన నివేదిక ప్రకారం పలు పథకాలను అమలు చేశామన్నారు. ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌ను చేశామని, కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా, జిఎంసి బాలయోగిని లోక్ సభ స్పీకర్‌గా చేసిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. అవినీతి, దోపిడీని ప్రశ్నించిన దళితబిడ్డలకు శిరోముండనాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ఎంఎల్‌సి ఒక దళితుడిని చంపేసి డోర్ డెలివరీ చేశారన్నారు. దళిత నిధులను నవరత్నాలకు మళ్లించిన జగన్ రెడ్డి దళితద్రోహిగా మిగిలిపోయాడన్నారు. ఈ సందర్భంగా మహాసేన రాజేష్ తన అనుచరుగణంతో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, యనమల రామకృష్ణుడు, చిక్కాల రామచంద్రరావు, పెద్దాపురం ఎంఎల్ నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సభకు నడిచి వెళుతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

వేట్ల పాలెంలో నిరసన సెగ

సామర్లకోట మండలం వేట్లపాలెంలో ఏర్పాటు చేసిన మాజీ ఎంఎల్ఎ బొడ్డు భాస్కరరామారావు విగ్రహ ఆవిష్కరణకు వచ్చిన చంద్రబాబుకు నిరసన సెగ తగిలింది. టిడిపి ముద్దు.. రాజప్ప వద్దు.., రాజప్ప గో బ్యాక్ అంటూ బొడ్డు భాస్కరరామారావు తనయుడు వెంకటరమణ చౌదరి అనుచరులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాబు జోక్యం చేసుకుని సమాధానపరిచారు. వైసిపి పాలనను అంతమొందించాలని, చినరాజప్పను మరోసారి గెలిపించుకోవాలని సూచించారు. వెంకటరమణకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాల్లో బొడ్డు భాస్కరరామారావు ఒక ధ్రువ తారగా వెలుగొందారన్నారు. ఆయన మరణం దురదృష్టకరమన్నారు. ఈ టిడిపి నాయకులు గుణ్ణం చంద్రమౌళి, మాజీ ఎంపిపి కొండపల్లి కృష్ణమూర్తి, అడబాల కుమారస్వామి, కంటే బాబు పాల్గొన్నారు.



చిత్రపటాలకు పూలమాల వేస్తున్న సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, పోలిన వెంకటేశ్వరరావు తదితరులు

కార్మిక పోరాట యోధులు బాలాజీదాస్, బిబి.నాయుడు

వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కార్మిక పోరాట యోధులు జివిఎస్.బాలాజీదాస్, బిబి.నాయుడు అని, వారి స్ఫూర్తితో పరిశ్రమల యాజమాన్యాల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బాలాజీదాస్ 20వ వర్ధంతి, బిబి నాయుడు 6వ వర్ధంతి సభను స్థానిక శ్రీరామ్ నగర్‌లో గల సిఐటియు భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సభలో బాలాజీదాస్, బిబి.నాయుడు చిత్ర పటాలకు సిఐటియు సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, పోలిన వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడారు. కార్మికులు ఎక్కడ కష్టాల్లో ఉన్నా వారి సమస్యలు పరిష్కారానికి యాజమాన్యాలతో పోరాడి కార్మిక హక్కులు కాపాడటానికి బాలాజీదాస్, నాయుడు కృషి చేశారన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ఎత్తిన జెండా దించకుండా చివరివరకు కార్మికుల పక్షాన పోరాడారని గుర్తు చేశారు. రాష్ట్ర, జిల్లాలో అనేక కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి కార్మికుల పక్షాన పోరాడారని తెలిపారు. కరోనా కాలంలో కార్మికవర్గం, చిన్న పరిశ్రమలు చితికిపోతే ప్రపంచ పెట్టుబడుదారులు మాత్రం లక్షల, కోట్ల డాలర్ల లాభాలు గడించారన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మోడీ ప్రభుత్వం మార్చిందన్నారు. కార్మికుల పొట్టకొట్టి కార్పొరేట్ల జపంలోనే పాలకులు ఉన్నారన్నారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెడుతుందన్నారు. దేశంలో సహజ సంపదను నాశనం చేస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు జగన్ ప్రభుత్వం వంత పాడుతుందన్నారు. దేశంలో సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ ప్రజల మధ్య మత విద్వేషాలు రేపి మత వైషమ్యాలు తెస్తుందని విమర్శించారు. ఈ సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, జిల్లా కోశాధికారి కెఎస్‌వి.రామచంద్రరావు, సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, ఎపిపిఎం స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శిష్టి వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు వి.రాము, ఎస్.వెంకటేశ్వర రావు, కాంతారావు, సోమేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న అరుణ్



విద్యార్థులతో యాజమాన్యం

విజేస్‌లో ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి - రాజానగరం

దివాన్‌చెరువులోని విజేస్ ఫార్మశీ కళాశాలలో ఫ్రెషర్స్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 2023 విద్యా సంవత్సరం బి.ఫార్మశీ మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర, సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌వివి.జగన్మోహన్‌రెడ్డి, చైర్మన్ ఎన్.శకుంతల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మశీ విద్య ఎంతో ప్రాముఖ్యమైందన్నారు. తమ కళాశాలలో ఉన్న వనరులను వినియోగించుకుని ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. ప్రిన్సిపల్ నరేంద్ర మాట్లాడుతూ తమ కళాశాలలో బి.ఫార్మశీ 4వ సంవత్సరంలో వివిధ ఫార్మాస్యూటికల్ కంపెనీల నుంచి క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఉపాధి అవకాశాలను పొందగలుగుతున్నారని తెలిపారు. కళాశాల చైర్‌పర్సన్ ఎన్.శకుంతల మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యాను అందించడంలో తాము ఎప్పుడూ ముందుంటామన్నారు. విద్యార్థులంతా శ్రద్ధతో చదవి పరీక్షల్లో మంచి ఫలితాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నన్నయలో ఘనంగా కామర్స్ ఫెస్ట్

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కామర్స్ ఫెస్ట్ 'కమర్షియో-2023' శుక్రవారం ఘనంగా జరిగింది. విశ్వవిద్యాలయం క్యాంపస్‌లతో పాటు అనుబంధ కళాశాలల బికామ్, ఎంకామ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విసి జివిఆర్.ప్రసాదరాజు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా అకౌంటింగ్ కీలక పాత్రను పోషిస్తుంది. ఈ రంగంలో ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయి. జిఎస్‌టి, ఫైనాన్షియల్ వంటి అన్ని విషయాల్లో కామర్స్ విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ టి.అశోక్ మాట్లాడుతూ క్రియేటివ్ వే ప్రొ ఆర్డినరీ టూ ఎక్స్‌ట్రార్డినరీ థీమ్‌తో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులంతా ఎక్స్‌ట్రాగా పని చేయడానికి, ఉన్నతంగా ఆలోచించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. ప్రోగ్రామ్ డైరక్టర్ ఎస్.టేకి, కన్వీనర్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.ఉదయబాస్కర్, కోకన్వీనర్లు డాక్టర్ పి.ఉమామహేశ్వరి, దేవీ కమర్షియో ప్రాధాన్యతను వివరించారు. ఇసి మెంబర్ డాక్టర్.బి.జగన్మోహనరెడ్డి, చార్టడ్ అకౌంటెంట్ ఎం.నారాయణ, గెయిల్ డిజిఎం కెవి.నారాయణ కమర్షియో 2కె23లో వివిధ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టు కున్నారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

ఎంపిడిఒ రత్నకుమారికి పుత్రవియోగం

ప్రజాశక్తి- కడియం

కడియం ఎంపిడిఒ రత్నకుమారి ఇంట విషాదం నెలకొంది. ఆమె కుమారుడు సందీప్(30) అనారోగ్యంతో శుక్రవారం మతి చెందారు. సందీప్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వారం క్రితం గ్యాస్ట్రిక్ సంబంధిత అనారోగ్యానికి గురయ్యాడు. పరిస్థితి విషమించడంతో ఆయన అకాల మరణం చెందారు. రత్నకుమారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె అమెరికాలో స్థిరడ్డారు. కుమారుని మతితో రత్నకుమారి దు్ఃఖసాగరంలో మునిగిపోయారు. సమాచారం తెలుసుకొన్న ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ఆమె నివాసానికి చేరుకొని ఓదార్చారు. వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు, కడియం మండల సమన్వయకర్త స్టాలిన్, రూరల్, కడియం,గంగవరం, కొత్తపేట మండలాల నుండి పెద్దఎత్తున గ్రామ కార్యదర్శులు, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు.

క్షయపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - గోపాలపురం

క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరూ తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని హుకుంపేట పిహెచ్‌సి వైద్యాధికారి బివివి.దుర్గాదేవి అన్నారు. శుక్రవారం హుకుంపేట పిహెచ్‌సి పరిధిలో క్షయ వ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ ఈనెల 17వ నుంచి 23 వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయన్నారు. క్షయ వ్యాధి సోకినవారు డాక్టర్ల సూచనలు తప్పనిసరిగా పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో బొబ్బిల్లంక నుంచి సీతానగరం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను ఎంఎల్ఎ జక్కంపూడి రాజా సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ స్లిప్ ఫారమ్ ఫేవర్ యంత్రం ద్వారా రోడ్డుపై కాంక్రీట్ వేసే పనులు చేపడుతున్నామన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయం చేసుకుంటూ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా పని చేయాలని సూచించారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆరడిఒ ఎస్.మల్లిబాబు తెలిపారు. శుక్రవారం ఘాట్లను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్కడికక్కడ బారికెట్లు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు అధికారుల, వాలంటీర్ల సూచనలను అనుసరించి సహకరించాలని భక్తులను కోరారు. గజ ఈతగాళ్లు, అవసరమైన బోట్ సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. ఎటువంటి ఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట డిఎస్‌పి విఎస్‌వి.వర్మ, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్, తహశీల్దార్ బి.నాగరాజు తదితరులున్నారు.

ఓటర్ గుర్తింపు కార్డుల అందజేత

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడిలో ఎనిమిది మంది ఎస్‌టిలకు ఓటరు గుర్తింపు కార్డులను వైసిపి సీనియర్ నాయకులు నక్కా చిట్టిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం అందించారు. ఎలాంటి గుర్తింపు కార్డు లేని ఈ వ్యక్తుల సమాచారాన్ని సుమారు రెండు సంవత్సరాల క్రితం వైసిపి నాయకులు గూడా విజయరాజు పత్రికా ముఖంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారికి గుర్తింపు కార్డులను అధికారులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఒ జోడాల వెంకటేశ్వరరావు సచివాలయ ఉద్యోగి జి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలపై పదో తరగతి విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - కడియం

కడియం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎస్‌సిపిసిఆర్ టి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ విలువైన సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలన్నారు. బొమ్మూరు డైట్ కాలేజీ ప్రిన్సిపల్ ఎన్ఆర్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. డైట్ లెక్చరర్ గంగాధర్ ఆరోగ్య విషయాలు వివరించారు. ఎంఇఒ లజపతిరాయ్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి అందరికీ మంచిపేరు తేవాలన్నారు. స్టాఫ్ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

స్వైన్‌ఫ్లూ వ్యాక్సిన్ వేయించాలి

కోరుకొండ : కోరుకొండలో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులకు స్వైన్‌ఫ్లూ రాకుండా వాక్సిన్ వేసేందుకు తగుచర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు తెలియజేసినట్లు కోరుకొండ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ పి.ప్రభావతి తెలిపారు. కాకినాడ నుంచి వచ్చిన పశుసంవర్ధక శాఖ సిబ్బంది శ్రీరంగపట్నం, కణుపూరు గ్రామాల్లో పందుల రక్తనమూనాలు సేకరించి పరీక్షలకు పంపారన్నారు. వీటికి స్వైన్‌ఫ్లూ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించారని ఏడి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మండల పశువైద్యాధికారి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పందులకు స్వైన్ ఫ్లూ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అయితే కోరుకొండ గ్రామంలో సంచరిస్తున్న పందుల యజమానులు ముందుకు రాకపోవడంతో వ్యాక్సిన్ వేయలేకపోయామని తెలిపారు. గ్రామపంచాయితీ అధికారులు పందులను పట్టించి వ్యాక్సిన్ వేసేందుకు సహకరించాలని కోరుతున్నామని అన్నారు. స్వైన్ ఫ్లూ సోకిన పందుల వల్ల మానవులకు ఎటువంటి హాని ఉండదని ఆమె తెలిపారు.

వైద్యసేవలను వినియోగించుకోవాలి

తాళ్లపూడి : సేవా సంస్థలు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను అవసరమైన ప్రతి ఒక్కరూ అందుకోవాలని గజ్జరం సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు అన్నారు. గ్రామ సచివాలయం వద్ద హెల్ప్ ఏజ్ ఇండియా సహకారంతో శుక్రవారం సర్పంచ్ అధ్యక్షతన ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీమతి రాజేశ్వరి రామకష్ణన్ నిడదవోలు నేత్ర వైద్యశాల డాక్టర్ నాగరాజు వైద్య సిబ్బంది ఈ శిబిరంలో రోగులను పరీక్షించారు. 12 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి వారిని నిడదవోలు ఆసుపత్రికి తరలించారు. అవసరమైన మందులు కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వి.శ్రీహరి, కె. చంద్రశేఖరరావు, జి.రత్నాజీరావు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

300 మంది పేదలకు అన్నదానం

గోపాలపురం : గన్నమని హరికష్ణ పుట్టినరోజు సందర్భంగా 300 పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. శుక్రవారం గోపాలపురంలోని టిడిపి నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త గన్నమని హరికృష్ణ 47వ పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి దేవరపల్లి మండల అధ్యక్షులు ఆంద్రు అనిల్, ద్వారకాతిరుమల మండలం అధ్యక్షులు లంక సత్యనారాయణ, యద్దనపూడి బ్రహ్మ రాజు, పోలిన శ్రీను, వడ్లమూడి రమేష్, జ్యేష్ట శ్రీధర్, చాపల రవి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి - రాజానగరం

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి జివిఆర్.ప్రసాదరాజు అన్నారు. ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ వైర్ లెస్ కమ్యూనికేషన్ అనే అంశంపై సెమినార్, ఇఇఇ విభాగం ఆధ్వర్యంలో డిజైన్ అండ్ కంట్రోల్ సిస్టమ్ యూజింగ్ ల్యాబ్ వ్యూ అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువశక్తిని సమర్థవంతంగా ఉపయోగించుకుటూ నూతన ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. సాంకేతికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన జర్మనీ యూనివర్సిటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లిన విద్యార్థులు అధికంగా ఉంటున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో ఇంజనీరింగ్ విద్యలో రాణిస్తూ వినూత్న ప్రయోగాలను చేయాలన్నారు. తరువాత ఎన్.ఐ.టి. తాడేపల్లిగూడెం అసోసియేట్ ప్రొఫెసర్ డా.బి.నరసింహరావు రిసెంట్ ట్రెండ్స్ ఇన్ వైర్ లెస్ కమ్యూనికేషన్ అనే అంశంపై ఉపన్యసించారు. సి.ఎస్.ఐ.ఆర్.-ఐ.ఎం.ఎం.టి భూవనేశ్వర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ బి.సంతోష్ కుమార్ డిజైన్ అండ్ కంట్రోల్ సిస్టమ్ యూజింగ్ లాబ్ వ్యూ అనే అంశంపై ఉపన్యసించారు. అనంతరం ఇంటర్న్ షిప్ లో ప్రతిభ కనపరచిన విద్యార్థులు మౌనిక, ఉమమహేశ్వరిలకు విసి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర వి.పెర్సిస్, ఇసి మెంబర్ డాక్టర్ బి.జగన్మోనరెడ్డి, కన్వీనర్లు బి.సుధాకిరణ్ పాల్గొన్నారు.

కంసాలిపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి - నిడదవోలు

గ్రామీణ ప్రాంతంలో వైద్యులు అందిస్తున్న సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవలని డాక్టర్ జీ.సుధీరకుమార్ అన్నారు. కంసాలిపాలెం విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీరకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఆరోగ్యశ్రీలో ఆపరేషన్ చేయించుకున్న రోగులను కలిసి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జోసెఫ్, ఎంఎల్‌హెచ్‌పి అమత, సచివాలయం ఆరోగ్య కార్యదర్శి కె.శేషుకుమారి, విజయబాబు, లోకేష్, ఆశాలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి 'చివటం' ప్రాజెక్టు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం


వైజ్ఞానిక ప్రదర్శనలో చివటం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైందని హెచ్‌ఎం కె.శ్రీనివాస్ తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ఎంపికైన ఐదు పాఠశాలల ప్రాజెక్టులు రాజమహేంద్రవరంలో బుధ, గురువారాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రదర్శనకు వెళ్లాయి. వీటిలో చివటం పాఠశాలలో పదో తరగతి విద్యార్థి ఎం.వెంకటేష్ ప్రదర్శించిన డస్ట్ ఇండికేటర్ ప్రాజెక్టు ప్రథమ స్థానం పొంది, రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి వెంకటేష్ మాట్లాడుతూ ఈ పరికరం ద్వారా ఆయా ప్రాంతాల్లో పొల్యూషన్ శాతం ఎంత ఉందో తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి వెంకటేష్‌ను, ప్రోత్సహించిన సైన్స్ టీచర్ బి.దుర్గాదేవిని హెచ్‌ఎంతో పాటు పిఎంసి చైర్మన్ సాలా దుర్గ, సర్పంచ్ ఈడుపుగంటి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు వేముల సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు కొఠారు సత్యనారాయణ, దాత కె.రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

కడియం నర్సరీ అసోసియేషన్‌కు అరుదైన గౌరవం

ప్రజాశక్తి - కడియం

కడియం నర్సరీ అసోసియేషన్‌కు అరుదైన గౌవరం దక్కింది. ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మొక్కలు ఎగుమతులు , దిగుమతులు తీసుకురావాల్సిన పాలసీలు తదితర అంశాలపై ఢిల్లీ వేదికగా ఏర్పాటుచేసిన సదస్సుకు ఆహ్వానం వచ్చింది. సదస్సులో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు ఆర్మెంటల్ ప్లాంట్స్ గ్రోత్, తదితర అంశాల గూర్చి వివరించారు. కరోనా కాలంలో అసోసియేషన్ ద్వారా ప్రత్యేక శానిటైజేషన్ విధానాన్ని ప్రవేశపెట్టి వ్యాపార కార్యకలాపాలు కొనసాగించడాన్ని అభినందించారు. ఇందుకుగానూ ఇండస్ట్రీలో అతి ప్రధానమైన పాత్ బ్రేకర్‌గా కడియం నర్సరీ అసోసియేషన్‌ను గుర్తిస్తూ దుశ్శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో పద్మ భూషణ్ ఆర్ఎస్.పరోడా, కేంద్ర అగ్రికల్చర్ యూనియన్ కార్యదర్శి టి.మోహాపాత్ర, ఐసిఎఆర్ డిజి ప్రభాత్‌కుమార్, కేంద్ర ఉద్యానశాఖ కమిషనర్ ఎకె.సింగ్, పలువురు కేంద్ర ఉన్నతాధికారులు, నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లా సత్యనారాయణ, ప్రతినిధులు కొత్తపల్లి శివాజీ, బొర్సు సుబ్బారాయుడు, పాటంశెట్టి శేషుకుమార్, ధర్మాసనం శివ రామకృష్ణ, పాటంశెట్టి శ్రీనివాసరావు, చెక్కపల్లి పోలరాజు, ఆకుల గోపాల కష్ణ, డాక్టర్ పుల్లా రామకృష్ణ, పంతం తమ్మాజీ, సింగంశెట్టి శ్రీనివాసరావు, సుంకర గోవిందు, తాళం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సర్కారు ముందు మీ నిద్ర ఏపాటిది...?కుంభకర్ణా..!!!

నవోదయ ప్రవేశ పరీక్షకు
ఉమ్మడి జిల్లాల నుంచి 8,779 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలకు చెందిన 8779 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ బి.కె.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 80 సీట్లు ఉన్న 6వ తరగతిలో ప్రవేశానికి సంబంధించి ఏప్రియల్ 29వ తేదిన ఉమ్మడి తూర్పుగోదావరి పరిధిలో 36 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్న వయసు నుండే పోటీ పరీక్షల్లో పాల్గొనే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మూడు జిల్లాల డిఇఒలకు, ఎంఇఒలకు, హెచ్‌ఎంలకు, ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వేయి మందికి అన్నదానం

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని శంగవరం-ఎం.చామవరం గ్రామాల మధ్యలో ఉన్న నందన వనంలోని శివాలయానికి మండలంలోని పలు గ్రామాల నుంచి యాత్రికులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేపట్టారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నిర్వహించిన అన్నసంతర్పణలో సుమారు వెయ్యి మంది యాత్రికులు అన్నదానం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

సామూహిక చర్యలతోనే ఎలుకల నివారణ

ప్రజాశక్తి - కాజులూరు

సామూహిక చర్యలతోనే ఎలుకల నివారణ సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి వి అశోక్ తెలిపారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద బ్రొమె డయోలిన్ మందును ఉచితంగా అందజేశారు. 23 రైతు భరోసా కేంద్రాలకు 86 కేజీల బ్రోమోడయోలిన్ మందు సరఫరా చేశామన్నారు. కార్యక్రమంలో సచివాలయ వ్యవసాయ శాఖ సహాయకులు రామకృష్ణ, నాగేంద్ర, శిరీష, ప్రసాద్, కనకదుర్గ, సురేష్, ఒబేటి ప్రసాద్, ప్రసన్న, ప్రకాష్, దుర్గాప్రసాద్ కొలు రైతులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

1న జీతాలు చెల్లించండి

- తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, పెండింగ్ సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చారు. ధర్నా అనంతరం తహశీల్దార్ జితేంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఏపీటీఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎన్ పిలిప్ రాజు మాట్లా డుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి ఏపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించామన్నారు. ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని, 12వ పిఆర్‌సి కమిటీ వెయ్యాలని, అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని, సకాలంలో డిఏలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు విటివి ఆచార్యులు, ఉపాధ్యక్షులు సిహెచ్ విక్టర్‌బాబు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు

- ఉత్కంఠగా ఆంధ్రా, బెంగాల్ మ్యాచ్
- మధ్యప్రదేశ్ పై తేలిపోయిన తెలంగాణ
- కేరళ పై విజయం సాధించిన ఒడిస్సా
- గుజరాత్ పై హిమాచల్ విజయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆంధ్ర హాకీ జట్టు బెంగాల్ జట్టు నువ్వా నేనా అన్నట్లుగా ప్రేక్షకులకు ఉత్కంఠ కలిగించిన మ్యాచ్ చివరికి డ్రాగా ముగిసింది. లీగ్ మ్యాచ్ కావడంతో పెనాల్టీలు లేకపోవడంతో బెంగాల్ జట్టు ఊపిరి తీసుకుంది. కాకినాడ జిల్లా ప్రాధికార సంస్థ మైదానంలో 13వ ఇండియా సీనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలు మూడో రోజు ఆసక్తికరంగా జరిగాయి. శుక్రవారం ఒడిశా- కేరళ జట్ల మధ్య జరిగిన మొదటి మ్యాచ్లో ఒడిశా ప్రత్యర్థి కేరళ జట్టుకు ఒక్క అవకాశం కూడా ఇవ్వకుండా 13 గోల్స్ సాధించి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రింకు కుజు అందుకుంది.

తేలిపోయిన తెలంగాణ

ఆంధ్రా జట్టుతో పాటు తెలంగాణ జట్టు ఆటపై ప్రేక్షకులు మంచి ఆసక్తిని కనపరిచారు. దీనికి తగ్గట్లుగా కూడా మైదానంలో తెలంగాణ జట్టు ఆట తీరును ప్రదర్శించ లేకపోయింది. మధ్యప్రదేశ్ చేతిలో ఒక్క గోల్‌ను కూడా సాధించకుండా 30గోల్స్ సమర్పించుకుని ఓటమిని పాలైంది.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ప్రీతి దుర్గే కైవసం చేసుకుంది.



తలపడుతున్న ఒడిశా- కేరళ జట్లు

ప్రత్యర్థికి అవకాశం ఇవ్వని హిమాచల్ జట్టు

హిమాచల్- గుజరాత్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 10-1 స్కోర్ నమోదు చేయగా, 9 గోల్స్ తేడాతో హిమాచల్ విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును రీతు కైవసం చేసుకుంది.

ఆంధ్రా - బెంగాల్ నువ్వా.. నేనా..

ఆంధ్రా- బెంగాల్ జట్ల మధ్య మ్యాచ్ ఉత్కంఠ కలిగించింది. గోల్ వేసేందుకు రెండు జట్లు తలపడ్డాయి. చివరి వరకు పోరాడినా మ్యాచ్‌ను డ్రా ముగించింది. మ్యాచ్‌లో ప్రతిభ కనబ రిచిన ఆంధ్ర టీమ్‌కు చెందిన కెవిపి.దుర్గ ప్లేయర్ ఆఫ్ ది అవార్డు దక్కించుకుంది.

18వ తేది నాటి మ్యాచ్ వివరాలు

ఉదయం 7:00: కర్ణాటక- గోవా
ఉదయం 8:45 : జార్ఖండ్- ఉత్తరాఖండ్
ఉదయం 10:30: హర్యానా - బీహార్
మధ్యాహ్నం 12:15: ఢిల్లీ - మణిపూర్
సాయంత్రం 3:45: మహారాష్ట్ర - అండమాన్-నికోబార్

ప్లాస్టిక్‌తో పొంచి ఉన్న ముప్పు

-పర్యావరణ సంరక్షణపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పిఠాపురం

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని టిఈఎస్-ఎ ఎంఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ సుందర రామ్మూర్తి తెలిపారు. పర్యావరణ కాలుష్యం వాటిల్ల కలిగే అనర్థాలపై స్థానిక అగ్రహారంలోని ఉన్న హార్వెస్ట్ స్కూల్లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో టిఈఎస్-ఎ ఎంఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ సుందర రామ్మూర్తి ప్రస్తుత రోజుల్లో పర్యావరణ సమస్యలు గ్లోబల్ వార్మింగ్ గ్రై వంటి తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్ వాడకంతో పొంచి ఉన్న ముప్పును విద్యార్థులకు తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, నష్టాలపై విద్యార్థులు అవగాహన ఏర్పరచుకుని తల్లిదండ్రులకు, సమాజానికి అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సత్యమోహన్ రెడ్డి, సంత్యానందరెడ్డి, ప్రిన్సిపాల్ అనిల్ రవీంద్ర, మోజెస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆ'పరేషాన్'...

- ఎవరి నిర్లక్ష్యం.... తేల్చేదెవరు?
- ఆపరేషన్ జరిగిందని వైద్యులు అన్నారంటూ బాధితుడి ఆరోపణ
- పేషెంట్ నుంచి వార్డు బోయ్‌లు రూ.3 వేల డిమాండ్
- తీరా చూస్తే ఆపరేషన్ జరగక బాధితుల పాట్లు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

గర్భసంచి సమస్యతో కాకినాడ జిజిహెచ్‌లో చేరిన ఓ బాధితురాలికి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకువెళ్లి ఆపరేషన్ చేశారని, వార్డుకు తరలించేందుకు రూ. 3వేలు ఇస్తే వార్డుకు తరలిస్తాం.. లేదంటే ఇలానే వదిలేస్తామని వార్డు బోయ్‌లు అన్నారంటూ పేషెంట్ భర్తకు జిజిహెచ్‌లో ఎదురైన పరా భావాలు, పేషెంట్‌కు మాన సిక ఆందోళన గురి చేసిన సంఘటన కాకినాడ జిజిహెచ్‌లో వెలుగు చూసింది. బాధితుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

సామర్లకోట మండలం తొండగి గ్రామానికి చెందిన గేదెల రాంబాబు భార్య తులసమ్మ గత మంగళవారం గర్భసంచి సమస్యతో ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ అయింది. మరుసటి రోజు నుంచి స్కానింగ్ పరీక్షలు బయట రిఫర్ చేసి, ఆపరేషన్‌కు రక్తం అవసరం అవుతుందని బుధవారంలోగా అన్నీ సిద్ధం చేసుకు రావాలని డాక్టర్లు సూచించారు. ఆ విధంగానే అన్ని ఏర్పాట్లు చేసు కుని పేషెంట్, ఆమె భర్త వచ్చారు. ఇంత వరకు వ్యవహారం సజావుగానే సాగింది.

బుధవారం ఆపరేషన్ థియేటర్‌కు తీసుకువెళ్లి రెండు, మూడు గంటలు అయిన తరువాత పేషెంట్ తులసమ్మను బైటకు పంపడంతో, మత్తులో ఉన్న తన భార్యను చూసి ఆపరేషన్ అయిందని అనుకున్నామని రాంబాబు తెలిపాడు. అప్పుడే వార్డు బాయ్‌లు వచ్చి పేషెంట్‌ను ఆపరేషన్ థియేటర్ నుంచి వార్డుకు తరలించాలంటే రూ.మూడు వేలు అవుతుందని డిమాండ్ చేసి మరీ డబ్బులు తీసుకున్నారని తెలిపాడు. అయితే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆపరేషన్ పూర్తవడంతో డబ్బులకు వెనుకాడకుండా వారు అడిగింది ఇచ్చా మని బాధితుడు తెలిపాడు. అయితే తన కూతురు తల్లికి ఎక్కడ ఆపరేషన్ జరిగిందో చూస్తే కడుపుపై ఒక కుట్టు కూడా లేకపోవడంతో అసలు ఆపరేషన్ జరగలేదని తెలుసుకుని ఆశ్చర్యపోయామన్నాడు. అసలు ఏం జరిగిందని అక్కడ వైద్యుల్ని అడిగితే కాలేదని, వార్డు బోయ్‌లు అయిందని సమాధానం చెబుతున్నారని తెలిపాడు. ఇప్పుడు తప్పు వైద్యులదా? లేక చెప్పిన వార్డు బోయ్‌లదా అన్నది పక్కన పెడితే .. ఆపరేషన్ అయిందో లేదోనని అయోమయంలో ఇప్పుడు తన భార్య మానసికంగా ఇబ్బంది పడుతోందని రాంబాబు తెలిపాడు. రేపు అన్న రోజున ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని బాధితుడు ప్రశ్నిస్తున్నాడు. కాగా వార్డు బోయ్‌లు రేపు ఉదయం మీ డబ్బులు తిరిగి ఇచ్చేస్తామని చెబుతున్నారని, తమకు ఏమీ సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతకు ఫిర్యాదు చేశానని రాంబాబు తెలిపాడు.



కాకినాడ జిజిహెచ్‌లో గైనిక్ వార్డులో పేషెంట్ తులసమ్మ, భర్త రాంబాబు

సమస్య నా దృష్టికి వచ్చింది

- త్వరలో ఆపరేషన్ చేస్తాం

బాధితురాలి సమస్య నా దృష్టికి వచ్చింది. ఆమెకు మత్తుమందు ఇచ్చి బయాప్సీ మాత్రమే చేశారని వైద్యులు తెలిపారు. మిగిలిన వ్యవహారమంతా నాకు తెలియదు. లిఖితపూర్వకంగా ఎవరైనా ఫిర్యాదు చేస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటా. మరో కొద్ది రోజుల్లో ఆమెకు ఆపరేషన్ చేయడం జరుగుతుందని సూపరిండెంట్ డాక్టర్ హేమలత తెలిపారు.

IN THE COURT OF HONOURABLE I ADDL. JUNIOR CIVIL JUDGE AT: RAJAMAHENDRAVARAM.
O.S NO: 885 /2022

Between:
State Bank of India, T Nagar Branch, Rajahmundry Rep. by its Branch Manager. ....*Plaintiff*
VS
Koduru Sai Chaitanya ...*Defendant*

SUMMONS

To:
Koduru Sai Chaitanya, S/O Narasimhulu, D.NO: 10-80/1, Bulli Surayyamma Gari Veedhi, Near Vishnalayam Temple, Old Town, ANAPARTI.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs 3,81,548/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted to **28-02-2023** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017

మహారాజశ్రీ అమలాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 92/2021

Between:
అయిల రామచంద్రరావు, S/o. వెంకట్రావు, 57 సం॥లు, డో.నెం. 2-154, తోట్లపాలెం, పేరూరు, అమలాపురం మండలం. -వాది
AND
గుమ్మళ్ల సుబ్రహ్మణ్య కాశీవిశ్వనాథం, S/o. సత్యనారాయణ మూర్తి, 36 సం॥లు, డో.నెం. 4-5-4/ఎ, పేరమ్మ అగ్రహారం, అమలాపురం. -ప్రతివాది

యీ నెంబరు దావాలో వాది, ప్రతివాది అయిన మీపై క్రయ అగ్రిమెంట్ నిమిత్తం దావా దాఖలు చేసినారు. సదరు దావాలో మీకు శ్రీ కోర్టు వారి ద్వారా, రిజిష్టీ పోస్టు ద్వారా ఎన్నిమార్లు దావా సమన్లు పంపించిననూ తీసుకొనచున్నందున మీ హాజరు నిమిత్తం **24-02-2023**కి వాయిదా వేసినారు. వాయిదా **తేది ఉదయం 10.30 గం॥లకు** హాజరయి మీ ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందు మూలంగా తెలియచేయడమైనది.

చింతపల్లి అజయ్‌కుమార్
అడ్వకేట్, విద్యుత్తు నగర్
అమలాపురం
అమలాపురం 16-2-2023
సెల్:9849864699

ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. 36/2018

Between:
కంతేటి వెంకట సత్యనారాయణమూర్తి -పిటీషనరు
AND
నూలు గవర్రాజు (వగైరా) -రెస్పాండెంట్స్ (వగైరా)

R-8: నామా హనుమంతరావు, S/o. నారాయణరావు, వ్యవసాయం, డోరు నెం. 1-12, తోటపేట, ద్రాక్షారామం, రామచంద్రపురం మండలం.

యీ నెంబరు I.P. లో పై పిటీషనరు, రెస్పాండెంట్లు పై ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయించుమని కోరుచూ I.P. దాఖలు చేసినారు. సదరు I.P. లో 8వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపించిననూ తీసుకోననందున మీకు హాజరు నిమిత్తం **ది. 21-2-2023**కి వాయిదా వేసినారు. సదరు వాయిదా తేదీన **ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది: 21-2-2023

చింతపల్లి అజయ్‌కుమార్
అడ్వకేట్, విద్యుత్ నగర్
అమలాపురం
అమలాపురం 15-2-2023

శైవ క్షేత్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి - కాజులూరు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని సైవ క్షేత్రాలు వద్ద భక్తుల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్రాక్షారామ భీమేశ్వర స్వామికి, అష్ట సోమేశ్వరాలయాల్లో పెనుమళ్ళ కోలంక శైవక్షేత్రాలతో పాటు కాజులూరు శైవ క్షేత్రం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాజులూరు శివాలయానికి సుమారు 50 వేలమంది యాత్రికులు దర్శించుకుంటారని అంచనాతో ఎస్ఐ తులసీరామ్ ప్రత్యేక బందోబస్తుతో బారికేడ్లు ఏర్పాటు చేశారు పలు సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటుతోపాటు ప్రత్యేక భోజన వసతులకు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి.



రూ.2.5 కోట్లతో క్రాస్‌బండ్‌ల ఏర్పాటు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రబీలో సాగునీటి ఎద్దడి లేకుండా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రూ. 2.5 కోట్లతో మురుగు కాలువల్లో క్రాస్ బండ్‌లు ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. కూనవరం ప్రధాన మురుగు కాలువలో గొరగనమూడి మురుగు కాలువ కలిసే చోట మురుగు కాలువలో వేసిన క్రాస్ బండ్ ను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. రబీ సీజన్ లో రైతులు అక్కడక్కడ ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ తెలిపారు. అలాగే నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో రైతులు కాలువల్లో ఉన్న నీటిని పంట పొలాల్లోకి ఇంజన్ ల సాయంతో తోడుకునేందుకు రూ. 4 నుంచి 5 కోట్లు నిధులు మంజూరైనట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గోపవరం సర్పంచ్ కుంచే బుల్లియ్య, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ యాళ్ళ లక్ష్మీనారాయణ, సొసైటీల అధ్యక్షులు ఊటాల రామాంజనేయులు, మారిశెట్టి పుండరీకాక్షుడు, అడపా రమేష్ తదితరులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వాడపర్రు పంట కాలువను శివారు ప్రాంతమైన కూనవరంలో కలెక్టర్ పరిశీలించారు. శివారు ప్రాంతమైన కూనవరంలో రైతులు సాగునీటిని ఎద్దడిని ఎదుర్కొంటున్నట్టు కలెక్టర్ కు రైతులు తెలిపారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ జి.శ్రీనివాస్, ఇఇ డివి.రాంగోపాల్, డిఇ శ్రీనివాస్, డ్రెయిన్స్ ఇఇ సుబ్బయ్య, డిఇ, ఎంవివి.ప్రసాద్, వ్యవసాయ శాఖ ఎడి ఎంఎ షంషీ, తహశీల్దార్ జె. వెంకటేశ్వరి, తదితరులు ఉన్నారు.



కూనవరంలో క్రాస్‌బండ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా



In the Court of VII Addl. District Judge Vijayawada
AS 36/2020 in IA 306/2020 in AS 36/2020

Between:
J. Kusuma Kumari 2 others -Appellant / Petitioner
VS
Janyavulu Naga Venkata Subba Rao -Respondent/ Respondent

To,
Janyavulu Naga Venkata Subba Rao, S/o. Nageswara Rao, (Late), D.No. 3-1-1, Lachi Raju Street, Appolo Hospital Back Side, Kakinada.

Please take Notice that the above said appeal AS 36/2020 & In IA 306/2020 in AS 36/2020 filed against you on VII th Addl District court Vijayawada, Notice in main appeal AS 36/2020 & Notice in IA 306/2020 are Posted 16-03-2023 for your apperance , appear in person (or) through advocate on 16-03-2023 by 10.30 AM Before the above court, Else the matter will be decided in your absence.

By Court Order
Adjournment on: 16-03-2023
Gousia Pyari
Advocate for appellant

అత్యాచారానికి పాల్పడిన వారిపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం/కాట్రేనికోన

జిల్లాలోని కాట్రేనికోన మండలం చిర్రాయానాం గ్రామంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు జి.దుర్గాప్రసాద్, కెవిపిఎస్ జిల్లా నాయకులు పి.వసంత కుమార్‌లు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి అన్నారు. చిర్రయనం గ్రామంలో జరిగిన దారుణానికి ప్రభుత్వ వైఫల్యం కారణం అన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలు ఆదుకోవాలని, కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

162 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర పిహెచ్‌సిపరిధిలోని కపిలేశ్వరపురం సత్యనారాయణపురంలో శుక్రవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరంలో 162 మందికి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. అంగర పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ జె.అనుజ ప్రియాంక మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి నెలా ఎఫ్‌పిసి బందం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గర్భిణులను, పిల్లలను, బిపి, షుగర్ పేషంట్లను, వద్దులను పరీక్షించి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆమె ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పలు వ్యాధులకు సంబంధించి 162 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి. రామారావు, సూపర్‌వైజర్లు పి.సురేష్, టి.మేరీ మణి, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కపిలేశ్వరపురం లో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ప్రియాంక

మండల మహిళా సమాఖ్య సమావేశం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో వైఎస్ఆర్ క్రాంతి పథం (డిఆర్‌డిఎ) కార్యాలయంలో మండల ఇంచార్జ్ ఎపిఎం మందపల్లి ధనరాజు ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య ట్రెజరర్ మంగతాయారు అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో మండల విద్యాశాఖాధికారి డి.మురళీ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని సమావేశ ముఖ్య అంశాలపై చర్చించారు. ప్రాజెక్ట్ ప్రాధాన్యతా అంశాలైన జగనన్న తోడు, చేయూత, ఎహెచ్ హౌసింగ్, స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంక్ లింకేజీ రుణాలు మొదలగు అంశాలలో లక్ష్యాలపై చర్చించారు. సిఐఎఫ్, విఆర్ఎఫ్ ఉన్నతి రుణాలు తీసుకుని సక్రమంగా చెల్లింపు చేయకుండా మొండి బకాయిలు ఉన్న గ్రామ సమాఖ్యలకు మండల సమాఖ్య నుంచి నోటీసులు కూడా జారీ చేస్తారన్నారు. స్కూల్ డ్రాపౌట్ చిల్డ్రన్, బాల కార్మికులు, బాల్య వివాహాలు హరికట్టడంలో స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాల పాత్ర వంటి అంశాలపై చర్చించారు. సమావేశానికి గ్రామ సమాఖ్య ప్రతినిధులు, సిసిలు తదితరులు హాజరయ్యారు.



ద్వారపూడిలో జరిగిన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

25, 26 తేదీల్లో ఇప్టా రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి-మండపేట

శ్రీకాకుళంలో ఫిబ్రవరి 25,26 తేదీలలో జరుగు ఇప్టా 9వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ మండలంలోని ద్వారపూడిలో శుక్రవారం జరిగింది. పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో 33శాతం, ఆహార సబ్సిడీలో 30.6శాతం కోత, ఎరువుల సబ్సిడీలో 21.6శాతం కోత, గ్రామీణాభివద్ధిలో 12.31శాతం కోత పెట్టిందన్నారు కార్పొరేట్లకు రాయితీలు, పేదలకు కోతల బడ్జెట్ తప్ప వేరుకాదని అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలు మినహా కేంద్ర ప్రభుత్వానికి మరేవి పట్టడంలేదని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను, సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతోందని అన్నారు. వాటిలో పర్మినెంట్ ఉద్యోగుల స్థానాలను తక్కువ వేతనాలతో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, క్యాజువల్ వర్గాలతో నింపివేస్తున్నారన్నారు. మహిళా, శిశు సంక్షేమ రంగాలలో కనీస హక్కులు, కనీస వేతనాలు లేకుండా గౌరవ వేతనం పేరుతో స్కీమ్ వర్కర్లతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గెద్దాడ సూరిబాబు క్లాత్ పార్సెల్ జట్టు కార్యదర్శి పోతురాజు, సత్యనారాయణ, రాంబాబు రామకృష్ణ సతీషు నూకరాజు రామారావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం. 262/2011-ఎ2, **బహిరంగ వేలము నోటీసు** తేది.16-02-2023

పెద్దాపురం పురపాలక సంఘ 2023-24 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన మార్కెట్ ఆశీలు, మేకల కబేళా గుత్తలకు సంబంధించి ది. 25-02-2023వ తేదీ శనివారం ఉదయం 11.00 గం॥ల నుండి పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును మరియు ఈదిగువ తెలిపిన షాపు రూములను 3 సంవత్సరాల కాలమునకు ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం షాపు రూములను లీజు పద్ధతిపై అద్దెకు ఇచ్చుటకు గాను ది. 24-02-2023వ తేది శుక్రవారం ఉదయం గం॥ 11.00 లకు బహిరంగ వేలము మరియు సాయంత్రం 4.00 గం॥లకు టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ నిర్వహించబడును. ఎస్.సి., ఎస్.టి., కేటగిరిలకు రిజర్వ్ చేసిన షాపులకు కుల ధృవీకరణ పత్రము దాఖలు చేయవలెను.

వ. నెం.	షాపింగ్ కాంప్లెక్స్ పేరు/ గుత్త వివరములు	షాప్ నెం.	కేటగిరి	బహిరంగ వేలం/ టెండర్ కమ్ ఆక్షన్	టెండర్ షెడ్యూల్ రుసుము చెల్లించు తేది	టెండర్ షెడ్యూల్ జారీచేయు తేది	ధరావత్తు & సాల్వెన్సీ రూ.
1.	2022-23 మార్కెట్ ఆశీలు గుత్త హక్కుకై	మార్కెట్ ఆశీలు వసూలు చేసుకొను గుత్త హక్కుకై	--	బహిరంగ వేలం	--	--	2,00,000/- 5,00,000/- 50,000/-
2	2022-23 మేకల కబేళా గుత్త హక్కుకై	మేకల కబేళా గుత్త హక్కుకై	--	బహిరంగ వేలం	--	--	5,000/- 50,000/-
3.	జనతా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	బి1, బి4, బి5, బి6, బి8, సి1, సి9, డి1, డి4, ఇ1, ఇ3, ఎఫ్4, జి3, హెచ్2, ఐ2, ఐ6, జె1	జనరల్ కేటగిరి	బహిరంగ వేలం	--	--	5,000/- 10,000/-
4	వై.ఎస్.ఆర్. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	గ్రౌండ్ ఫ్లోర్ 7	ఎస్.సి. కేటగిరి	బహిరంగ వేలం	--	--	25,000/- 1,00,000/-
5	వై.ఎస్.ఆర్. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	మొదటి అంతస్తు 18, 19, 20, 21	జనరల్ కేటగిరి	టెండర్ కమ్/ ఓపెన్ ఆక్షన్	రూ. 100/-లు 21-02-2023 నుండి 22-02-2023 సా॥ 5.00ల వరకు	23-02-2023 మధ్యాహ్నం 12.00 గం॥లకు	25,000/- 1,00,000/-
6	ఓల్డ్ ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కాంప్లెక్స్	1) షాపు నెం.7 2) షాపు నెం. 8	1) ఎస్.సి. కేటగిరి 2) ఎస్.టి. కేటగిరి (4వ పిలుపు)	టెండర్ కమ్/ ఓపెన్ ఆక్షన్			
7	శివాలయం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	10 మరియు 12	జనరల్ కేటగిరి (4వ పిలుపు)				

షరతులు: 1. బహిరంగ వేలం నందు పాల్గొను పాటదారులు ధరావత్తు, సాల్వెన్సీ, సాల్వెన్సీకి చెందిన ఇ.సి మరియు దస్తావేజు నకళ్లు మొదలగు అన్ని నిబంధనలు వేలం ప్రారంభించుటకు గంట ముందుగా కార్యాలయము వారికి సమర్పించి పాటలో పాల్గొనవలెను. 2. టెండర్ కమ్/ ఓపెన్ ఆక్షన్ నందు పాల్గొను పాటదారులు ధరావత్తు, సాల్వెన్సీ, సాల్వెన్సీకి చెందిన ఇ.సి మరియు దస్తావేజు నకళ్లు మొదలగునవి సీల్డ్ టెండర్లు తేదీ. 23-02-2023 నుండి ది. 24-02-2023 మధ్యాహ్నం 3-00 గంటలలోపు మునిసిపల్ కమిషనర్ చాంబరు వద్ద వుండే సీల్డ్ టెండరు పెట్టెలో వేయవలెను. 3. ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో ఎ2 గుమస్తా వారిని సంప్రదించవలెను.

సం/- **కమిషనరు,** పెద్దాపురం పురపాలక సంఘం

In the Court of Additional Judicial 1st Class Magistrate - cum - 1st Additional Junior Civil Judge, Tadepalligudem
O.S. No. 272/2022

Between:
Saketi Durga Rao ...*Plaintiff*
AND
Akula Tirumala Venkateswara Rao ...*Defendant*

Defendant:
Akula Tirumala Venkateswara Rao, S/o. Surya Prakasa Rao, Door No. 20-16-54/A, Thummalava, Rajahmundry, E.G.Dist., RJY PJCJ.

SUIT SUMMONS

Please take suit summons in the above matter filed by the plaintiff against you for recovery of debt due under suit promissory note dated 02-02-2019 executed by you in favour of the plaintiff for a suit amount of Rs. 3,93,800/- with subsequent interest. The Honourable issued suit summons to you number of times, but you are avoiding to take suit summons. So, the Honourable court ordered the suit summons by way of publication to you through the Prajasakti News Paper, Rajamahendravaram. So, you are here by directed to appear before the Honourable court **at 10.30 A.M on 28-02-2023** to which date the above suit stands posted, either in person or throug an advocate and to file your written statement if any regarding the objections to the suit, if you are failed to appear before the Honourable court at 10-30 A.M on 28-02-2023 the suit will decided in your absence.

(By order of the court)
THOTA MURALI KRISHNA
Advocate for Plaintiff
Tadepalligudem